పైకి రావడానికి
సిగ్గు వదిలేయాలన్న
ఆ తల్లి
కూతురి విషయంలో
ఎలా ప్రవర్తించింది?

# కమ్...అప్...

సోమర్ల
లక్ష్మీరాజ్
కథ

అమృతా హిల్స్...

పాష్ లొకాలిటీ...

'మ్యూజిక్ హవుస్'లోకి అడుగుపెడుతూ ఆ అమ్మాయి...

"మే అయ్ కమిన్ మేడమ్" సన్నటి ఆ కంఠంలో సరిగమల మాధుర్యం ఇంపుగా పలుకుతూ...

ఏదో పనిలో బిజీగా వున్న మేడమ్ లుబ్నా తలెత్తిచూస్తే...

రూమ్ బయట ఓ టీనేజ్ గర్ల్!

భుజాలు దాటిన పట్టుకుచ్చులాంటి జుట్టుతో...

బ్యాగీ ప్యాంట్, లూజ్ టాప్‌లో పొడుగ్గా...

కర్వ్‌లు తిరిగిన బాడీ...

ఎంత దాచేద్దామన్నా దాగకుండా షర్ట్‌లోంచి తొంగి తొంగి చూస్తున్న అందాలతో...

తెల్లటి మొహంలో నక్షత్రాల్లా మెరుస్తున్న నల్లని కళ్ళు...

'లైవ్‌లీ గర్ల్' అనుకుంటూ ఏవిటీ అన్నట్టుగా చూసింది లుబ్నా...

"అయామ్ నైనా! నాకు మీ దగ్గర మ్యూజిక్ నేర్చుకోవాలనుంది. అయామ్ కంప్లీట్‌లీ రా! మీ రికార్డ్స్, ఆల్బమ్స్ చూసి వచ్చాను.

పాప్ మ్యూజిక్‌లో అందెవేసిన చేయి మీది మీ స్టూడెంట్‌గా వుంటూ..." సన్నని పెదవుల నుండి చిన్నగా వస్తోన్న ఆ పలుకులకు...

ఎప్రిషేటివ్‌గా చూస్తూ...

"ఇట్సాల్ రైట్! రేపే వచ్చి మా



క్లాసెస్‌లో జాయినవ్వు! ముందు సింగింగ్ ప్రాక్టీస్ చెయ్యి... తరువాత ఇన్‌స్ట్రుమెంట్స్ నేర్చుకోవచ్చు''! గ్రేస్‌ఫుల్‌గా నవ్వింది మేడమ్ లుబ్నా.

వెనుదిగిరి వెళ్ళిపోతున్న నైనా వైపే చూస్తూ అటూ... ఇటూ...

వూగుతున్న ఆ హిప్స్ కదలికలను...

మరీ... మరీ... చూస్తూ

'ఎరోటిక్ ఫిగర్' అనుకుందామె!

** ** **

"ఇదిగో ఈ తీగల్ని ఇలా సుతారంగా పట్టుకోవాలి. మునివేళ్ళతో మీటాలి! సాంగ్‌కు రిథిమ్ అడ్జెస్ట్ చేసుకోవాలి" అంటూ...

గిటార్ నేర్పిస్తున్న నెపంతో రాబర్ట్...

పనున్నా... లేకపోయినా...

నైనా పైపైన పడుతూ...

వీపు వెనుక నుంచుని వెచ్చని వూపిరిని మెడకు తాకేలా వదులుతూ...

ఇష్టమొచ్చినట్టు శరీరాన్ని తాకిస్తూ...

బాడీని రాసుకుని పూసుకుని తిరుగుతున్న అతడ్ని చూస్తుంటే చిర్రెత్తుతోంది నైనాకు.

'తప్పదు. ఈ వెధవని భరించక తప్పేలా లేదు! మ్యూజిక్ నేర్చుకునేంతవరకైనా ఈ చింపాంజీ గాడిని 'బేర్' చెయ్యాలి' అనుకుంటున్న ఆమెనే ఆకలిగా చూస్తూ రాబర్ట్...

"యూ హేవ్ వెరీ టెంప్‌టింగ్ కప్స్! ఆ జ్యూసీ లిప్స్, స్పాంజ్ బాడీ... ఓహ్! వై డోంట్ వి యంజాయ్ బేబీ..."?

ఉరుముల్లేని పిడుగుల్లా అతన్నుండొచ్చిన ఆ లస్టీ మాటలకు ముందు ఓ క్షణం బిత్తరపోయి...

మొహం ఎర్రగా కందిపోగా...

చటుక్కున కూర్చున్నదల్లా లేచి నుంచుని...

చాచిపెట్టి ఫెడ్‌ల్మంటూ ఓ చెంపదెబ్బ వాడికిచ్చేసి...

వడివడిగా నడిచిందామె — లుబ్నా రూం వైపు.

** ** **

నైనా కంప్లయింట్‌కి...

గట్టిగా... పగలబడి... పడీ... పడీ...

నవ్వింది లుబ్నా. ఎందుకలా నవ్వుతుందో అర్థంగాక విస్తుపోయి చూస్తున్న నైనాతో. ..

"పిచ్చిపిల్లా! టేకిట్ ఈజీ... ఇవన్నీ మామూలే... ఫస్ట్ టైముగా! అందుకే నీకు అంతా కొత్తకొత్తగా వుంది. అలవాటయితే ఆ బెదురూ... అదురూ... కంగారు అన్నీ... అన్నీ... పారిపోతాయి" డామ్ ఈజీగా చెబుతోన్న లుబ్నా వంక చిరాగ్గా చూస్తూ నైనా

"అది కాదు మేడమ్! వాడు... వాడు... . ఆ రాబర్ట్‌గాడు నన్నంత మాట అన్నాకా కూడా మీరిలా...! వాడి పద్ధతేం బావోలేదు. .. మీరు వాడి మీద యాక్షన్..." మొహం చిట్లిస్తూ అంది.

"కూల్ డౌన్! కూల్‌డౌన్ మై ఛైల్డ్! రాబర్ట్ నా ట్రూప్‌లో మంచి స్టఫ్ వున్న సింగర్! అతనితో సరదాగా గడుపు! డేటింగ్ చెయ్యి. టీ...నే...జ్...లో వున్నావ్! అన్నీ నేనే విప్పి చెప్పాలా" అని ఓ క్షణం ఆగి.

"అంతెందుకూ... పైకి రావాలంటే పడుకోక తప్పదు! ఇవన్నీ కేజ్యువల్ థింగ్స్! రేపు నీ సాంగ్స్ ఆల్‌బమ్స్‌గా రిలీజవ్వాలన్నా ... నీ పేరు మీద ఓ మ్యూజికల్ నైట్ ఏర్పాటు చెయ్యాలన్నా...

ఫారెన్ ట్రిప్స్‌లో సెలెక్ట్ అయి అబ్రాడ్ వెళ్ళాలన్నా ఏ మ్యూజిక్ కంపెనీ డైరెక్టరుతోనో తిరక్క తప్పదు. సిగ్గును వదిలి

వేయడమే యిక్కడి రివాజు! అలవాటు పడ్డావా అభివృద్ధిలో కొస్త్రావ్... లేదంటే... నాలుగోడల మధ్య మద్దెలు వాయించుకోటానికే పనికొస్తుంది నీ మ్యూజిక్!''

ఏ మాత్రం సిగ్గూ ఎగ్గూ లేకుండా...
తేలిగ్గా వివరించేస్తున్న లుబ్నా వైపు...
కళ్ళు విప్పార్చుకుని చూసింది నైనా!

ఆ కళ్ళల్లో ఏనిమిదో వింతను చూస్తున్న విద్దూరం...

అసలిది ఆడదేనా?

వర్జినిటీ అంటే ఏదో బట్టలిప్ప దీసినంత తేలిగ్గా వదిలేయమని చెబుతో...

'వాడితో పడుకో — పైకొస్త్రావ్ తొందరగా' అని కావ్ుగా సలహాలిస్తూ...

ఛీ! ఛీ! యిలాంటి దాన్ని దగ్గర తను చస్తే మ్యూజిక్ నేర్చుకోదు'' ఛివాలున వెనుదిగిరి ఇంటిదారి పట్టింది నైనా!

** ** **

''మమ్మీ — మమ్మీ'' గట్టిగా అరుస్తూ దూకుడుగా తల్లి దగ్గరకొచ్చింది రీటా.

ఆవేశంతో ఒళ్ళంతా వూగిపోతూ...
కోపంతో మొహం ఎర్రగా కందిపోయి..

కూతుర్ని ఆ స్థితిలో చూసిన లుబ్నా ఒకింత చకితురాలై ''వ్వాట్ బేబీ? వ్వాట్ హేపెన్డ్? ఏనీథింగ్ రాంగ్'' ఆదుర్దాతో ప్రశ్నించింది ఆమె.

''ఎస్! ఎవ్రీథింగ్ ఈజ్ రాంగ్! వాడు... వాడు... ఆ రాబర్ట్‌గాడు నాతో మిస్ బిహేవ్ చేస్తున్నాడు వాడికి నన్ను ముద్దెట్టు కోవాలనుందట! అసలు ఇంత ధైర్యంగా నాతోనే యిలా మాట్లాడాడంటే నువ్విచ్చిన అలుసు చూసుకునేగా... డ్యామిట్'' కాలు బలంగా నేలకేసి కొడుతూ మండిపడుతున్న కూతుర్ని... ఆ మాటల్ని విన్న లుబ్నా మనసు సెగలు — పొగలై పోయింది. తాచుపాములా బుస్సుమంది కోపం ఆమెలో... ఒంట్లో రక్తం మొహంలోకి ఎగజిమ్మి... కసితో పిడికిళ్ళు బిగుసుకున్నాయ్!



అంత వరకూ పరాయి తల్లికన్న కూతురి స్పీచ్ యిచ్చిన ఆమె...

తల్లి రూపం దాల్చేస్తూ...

బెల్ కొట్టి ప్యూన్‌ని పిల్చిందామె.

"ఆ బాస్టర్డ్ రాబర్ట్‌ని నేను రమ్మన్నానని చెప్పు" ఆవేశాన్ని అదుపు చేసుకుంటూ ఖంగుమని కఠినంగా పలికిందామె గొంతు.



పసుపులేటి సువర్ణ, రాజంపేట.